# కన్ను మిన్ను

''ఏటే రంగీ యింత పొద్దు కూకే దాకా నువ్వింటికి రాకుంటే నేనీడ కుక్కనా కాపలా కాయనా. ఏటే ఆ తిరుగుళ్ళు''

''ఏంటి మావోయ్ నీనెక్కడికెళ్ళానని, ఆడ వూరికే కూకున్నానా. తప్పేళాలన్నీ తోయి, యిల్లు వూడిపి, కడిగి ముగ్గులెట్టాల.''

''ఏందే అమ్మగోరింట్లో ఈ యేల?''

''ఈ యేల కాదు మావా రేపు పండగ. దసరా పండగ గందా. పన్లన్నీ అయేసరికి పొద్దుకూకింది. సిన్నమ్మాయిగారొత్తన్నారట.''


''అట్టాగంటే ఎప్పుడో సూపిన్ను. పర్లేగాని తొరగా కూడొండు అన్నాడప్పలకొండ.

''అమ్మగారు పచ్చడెట్టారు. మద్దేన్నం శారుంది యిదిగో సిటికెలో అన్నం ఒండేత్తానని రంగి గంప కిందపెట్టి పెరట్లోకి వెళ్ళి కుండతో పొయిమీద నీళ్ళు పెట్టింది. వేడి నీళ్ళు పోసుకుంటే ప్రాణానికి హాయిగా వుందనుకుంది.

''రా మావా కూడెడ్తాను.''

''నాకు ఆకలేత్తందే, పెట్టు పెట్టు'' అని కంచం ముందు కూర్చొని ''అవునే రంగీ! నేనేదో కూలి సేసింత తెత్తన్నాను మరి అది సాలదా. నువ్వాయింట్లో అంట్లు తోమితే వచ్చేది పది రూపాయిలేగా. ఎందుకే యీ శాకిరీ''

''బాగుంది మావా. నువ్వు తెచ్చే కూలి డబ్బుల్తో యీ సంసారం ఎల్లిపోద్దనుకున్నావా? రేపొద్దున పిల్లా పాప పుడితే ఎట్టా అమ్మగారు మంచోరు. ఏడాదికో కోకెడతన్నారు. ఇద్దరం ఒళ్ళొంచి పచ్చేసి సంపాదిద్దాం. నువ్వు తోడుంటే సాలు మావా నాకు''



వై.ఎస్.లక్ష్మి

అంది అమాయకంగా.

"ఏటే అమ్మగారు అడ్డా యిచ్చారా యీయేల."

"ఈయేల అటువంటివన్నీ సేత్తారంట ఆళ్ళయిళ్ళ కాడ. రేపు అన్ని సెయ్యడం అవదు గందా" అంటూ - "ఆ! మావా అమ్మగోరు మంచి కోకిచ్చినారు. సూడెంత బాగుందో."


"నీకేటే ఏది కట్టుకున్నా ఆ సీరకే అందం ఒత్తాది. రంగంటే నా బంగారు రంగి కదా" అంటూ రంగివైపు సూశాడు.

"అదేంటే అట్టా అయిపోవావు. ఏందన్నవే నేను."

"అది కాదు మావా..."

"నాకు తెల్దా. నిన్ను సూత్తావుంటే నాకూ బాదగా వుంటాదే. ఎప్పుడేవీ కొన్లేదు. మన వాంటోళ్ళ బతుకు లింతే."

"ప. ప. మావా. అట్టా అనమాక. రోజులు బాగుంటే అనాగే కొనుక్కుందాం. మా అయ్య కూడా పిలవలేదు పాపం ఆళ్ళకీ కూడు లేదు. అందుకే బాదగా




వుంది మావా."

"అదేటే రంగీ. మీ అయ్య బంగారం నాటి నిన్నిచ్చాడు. నాకది సాలే. ఆళ్ళు పెట్టలేదనేకంటే మనం కొనుక్కోవడంలోనే వుందే సంతోసం."

"అది కాదు మావా! ఆడ ఏం సేత్తన్నారో మనమినాగేనా వున్నాం."

"పోన్లేయే. వచ్చే ఏడాది మీ అయ్యని మనం పిలిసి యిక్కడే పండగ సేసుకుందాం. ఈలోగా డబ్బు కూడబెడదాం. సరేనా?"

"ఎంత మంచి మావ" అంటూ మురిసిపోయింది రంగి.

"ఆ...ఆ...ఏటే అంత సంతోసం. నువ్వు మాత్రం మంచిదానవు కాదా. పల్లే బేగి తిను" అంటూ కూడు గిన్నె ముందుకి తోసాడు.

"అమ్మగోరు శానా మంచోరు. సూడు యీయేల ఎన్ని పిండివంటలెట్టారో. ఇది పూరీనాగుంది. యిది సెక్కెర పొంగలి, సూడు బాగుంది మావా" అంటూ వడ్డించింది రంగి నవ్వుతూ.

కూడు తిని యిద్దరు నడుం వాల్చారు. ఆకాశంలో చందమామ తొంగి తొంగి సూస్తున్నాడు. రంగి ఏదో ఆలోచిస్తా కూర్చుంది.

"ఏటే యింకా కూకున్నవు. పండగ పూట మనసు పాడుసేసుకోక, ఏందే నే సెప్పానుగా మీ అయ్యని పిలుద్దామని తొంగో."

"మావెంత మంచోడు. నా అదురుష్టం కొద్దీ దొరికాడు."

"ఏటే అలా పొగిడేత్తన్నావు. పూరికే అనా ఆలోసిత్తా కూకుంటే బాగుంది కానీ శానా రాతిరయింది తొంగోయే పల్లక" అంటూ రంగిని బలంగా అదుముకున్నాడు. ఆ బలమైన సేతుల్లో పిట్టలా ఒదిగిపోయింది

"మా యిద్దర్నీయినాగే సల్లగా సూడు కనకదురగమ్మా, నీ సల్లని సూపుండాలేకాని మాకేంటి లోటు" అంటూ పక్కతిరిగి పడుకుంది రంగి.

** ** **

గుమ్మానికి కట్టిన సిల్కు తెరలు గాలి కటుయిటూ వూగుతున్నాయి. గదిలో రేడియో సన్నగా వినిపిస్తోంది. గోడలకి అందమైన తైలవర్ణ చిత్రాలు రకరకాల చిత్రాలు అందంగా పెట్టారు. కుర్చీలో కూర్చొని ఏదో పుస్తకం చదువుతున్నా దృష్టి మాత్రం గుమ్మం వేపే వుంది రామంకి. చూపుల్లో అసహనం కానవస్తోంది. తమలపాకులు, వక్కలు, మరో చేత్తో చెంబుతో మంచి నీళ్ళు పట్టుకొని లోపలికడుగెట్టింది రాధ.

హిందికగా కట్టుకున్న చీర మేచింగ్ బ్లౌజ్, మెడలో సన్నని బంగారం గొలుసు, చీరలోంచి మెరుస్తున్న మంగళ సూత్రాలు, పాలరాతి బొమ్మలా నడచి వస్తున్నామె సోయగాలతన్ని కవ్వించలేదు. అతడా పరిస్థితిలో లేడు.

"మహారాణిగారికిప్పటికి తీరుబాటయిందా రావడానికి. మీ ఆడవాళ్ళకి పుట్టింటికొస్తే యిక ఈ మొగుడు గుర్తు రాడనుకుంటాను. అయ్యో ఈ దీనుడొక డిక్కడ పడుకున్నాడని లేదే"

"అయిందా మీ సోది. అయినా ఎంత టైమయిందని, ఏదో అమ్మ, అక్క అందరం కలసి మాట్లాడుకొంటున్నాం. మళ్ళీ ఎప్పుడు కలుసుకుంటామో... అక్కయ్య దూరం కదా"

"ఊ సరే! అంటూ మళ్ళీ ముభావంగా చూశాడామె వైపు.

"మీకేం కావాలిప్పుడు వచ్చాను చెప్పండి."

"అవును మీ నాన్న కింకేం దొరకలేదా ఈ బోడి సూటు పెట్టాడు."

"అదేమిటండీ! అక్క, నాన్న బజారంతా తిరిగి తిరిగి మీకివి బాగుంటాయని కోరి తెచ్చారు. చాలా బాగున్నాయి నాకు"

"ఆ...ఆ...బాగుంటాయి. మీ నాన్న చెప్పే దొకటి, చేసేదొకటి. మూడేళ్ళయింది మన వివాహమయి."

"ఏంటండీ. అలా అడిపోసుకుంటారు. నాకేమిటో అర్థం కావటం లేదు."

"అర్థం కాదు. ఆ తండ్రి కూతురువే కదా. పోలికలెక్కడికి పోతాయ్ అడిన మాట తప్పే వంశం మీది."

"ఏమాటండీ"


"అదే పెళ్ళిలో యిస్తా నన్న కారు మూడేళ్ళయినా యివ్వ లేదు."

"అదా నాన్నగారేదో ఇబ్బందుల్లో వున్నారండీ"

"మీ నాన్నకెప్పుడు యింతే. ఏదో చదువు, అందం వుందని చేసుకున్నానుగానీ."

"అన్నారే అనుకోండి. తాపీగా యిస్తారు. అనుకోకుండా వ్యాపారంలో నష్టం వచ్చింది. ఏం చేస్తారు. పెద్ద పేరు పెట్టుకుని బ్రతకలేక చస్తున్నారు."

"ఇదిగో ఈ చంగనాచి కబుర్లు చెప్పకు. ఏం చేస్తాడో




మీ నాన్న కారు మాత్రం యివ్వాలి."

"అక్కయ్య పురుడు, ఓ వైపు చెల్లెలు పెళ్ళికెదిగింది. దానికి పెళ్ళి చెయ్యాలి. ఎన్ని సంబంధాలు చూసినా కట్నం యివ్వలేక తప్పిపోతున్నాయి. వాళ్ళ పరిస్థితి చూసి ఎలా అడగనండీ"

"ఈ నీతులు నాకనవసరం. ఇక వూరుకోను. ఇంత మర్యాద లేకుండా ప్రవర్తిస్తారని అనుకోలేదు."

"ఏవండీ! నోటికొచ్చినట్టు వాగడమేనా. నేనూ చదువుకున్నా నండీ! ఏం అమర్యాద చేశారండీ మీకు చెప్పండి" అంది కోపంగా రాధ.

"తొందరపడకండీ! కష్టాల్లో వాళ్ళకి తోడు లేకపోగా మనమే యిలా చేస్తే" అంటూ ఏడుపు మొదలు పెట్టింది రాధ.

"వెధవ ఏడుపు. మీ ఆడవాళ్ళకిదొక ఆయుధం. ఇదిగో నా దగ్గర పనికిరావివి. అక్కడ మీ నాన్నకేం చెప్తావో చెప్పు. ఈసారి తేలిపోవాలి."

"ఏమిటండీ అల్లుడై కసాయివాడిలా ప్రవర్తించడం.

నేనెలా చెప్పను'' అంది.

''కసాయివాడ్నే. అదంతా నాకు తెలియదు. మీ నాన్నిచ్చిన మాట నిలబెట్టుకుంటాడా సరే. లేదా నీకు నాకు యిక యే సంబంధం లేదు. నువ్వు నాతో రావద్దు'' అన్నాడు కసిగా.

''మా నాన్న చేసిందానికి, నేను రావడానికి సంబంధ మేమిటండీ''

''ఛీ! వెధవ నాటకం నువ్వూను. నిన్ను గుదిబండలా నా మెడకు కట్టారు. అంతటితో సరిపోయిందని చేతులు దులుపుకుంటే సరా, ఈసారూరుకోను.''

రాధ మాట్లాడలేదు. ఆమె హృదయం ఆవేదనతో నిండిపోయింది.

''పోనీ డబ్బేనా యిస్తారేమో!''

''అదుంటే ఈ బాధెందుకండీ! యివ్వలేరంటే వినరేంటి అంటూ కాళ్ళు పట్టుకుంది రాధ.

''పో అవతలికి'' అంటూ చెంప చెళ్ళుమనిపించాడు రామం.

** ** **

తడికకి కట్టిన తాడు విప్పి లోనికి ప్రవేశించింది రంగి. అబ్బ ఏందో ఈ యిల్లు ఎంత సర్దినా యిలా సేత్తాడు మావ అంటూ గబగబా అన్నీ సర్దింది రంగి. ఇంతలో అప్పలకొండొచ్చాడు.

''ఏంటి మావా యీయేల తొందరగా వచ్చావు?''

''ఏటినేదే ఈ రోజు సినిమా కెల్దాం. శానా రోజులైందే ఎల్లి. మరి నువ్వు తొందరగా పన్జేసికొని బేగిరా.''

''మావా సిన్నమాట. సినిమా మాటకేంగానీ యీయేల అమ్మ నిన్ను రమ్మన్నారారింటికి పనుందట.

''ఏంటి కతా! అమ్మాయిగారెల్లిపోనారా''

''నేదు. రాతిరి బండికెల్తురంట. మరే అదే సెప్తున్నా యిను. అమ్మగారేంటో అదోలాగున్నారియాల. ఏంటో పాపం, అసలు కలే లేదామె మొగంలో.''

''ఏందే సరిగ్గా సెప్పవే'' అంటూ సుట్టవెలిగించాడు మళ్ళీ.

''ఛీ! ఛీ! ఆ సుట్ట పారేయ్ మావ నే సెప్పింది యిను.''

''సర్లే సెప్పు ఏటే సినిమా కథనాగా ఆ నసుగుడు.''

''సిన్నమ్మాయిగారు లేరూ''

''ఆ వున్నారు. వుండకేటౌతారే ఎర్రిమొగవా అసలు విషయం సెప్పు.''

''అమ్మాయిగోరి మొగుడు అంత మంచోడు కాదంట. నానా బాదలెడతాడంట.''

''ఏటే సదువుకున్నోళ్ళు బుద్దినేదా?''

సదువుకున్నోల్లకే ఈ రోగాలు మావా. ఏదో మంచి సంబంధమని సేసారు.''

''ఏటయిందే అమ్మాయిగోర్కి.''

''పెల్లిలో యిస్తానన్న కారివ్వనేదంట. అయ్యగారి యాపారంతా పోనాది గందా. అందుకని అమ్మాయి గార్ని కొట్టి రేతిరి బయటపెట్టి తలుపేశారంట దొంగ సచ్చినోడు.''

''ఏం పాయ్యేకాలమే. పెద్ద వుజ్జోగం సేత్తుండి పాపం బాబుగారెలా వున్నారో''

''ఇంతకీ నువ్వనేదేటే రంగీ. మనవేం సేద్దాం''

''అమ్మాయిగోరి పెనిమిటిని సూన్నేదు గందా నువ్వు. అమ్మగోరు రమ్మన్నారు. అందుకనీ యీయేల బేగి యిద్దరం కలసి పోదాం ఆరింటికి.''

''సర్లే కూస్సేపు తొంగో ఎండగా వుంది'' అంటూ నడుం వాల్చాడు అప్పలకొండ.

సాయంత్రం 5 గం.లయింది. రంగీ, కొండడు రామనాథంగారింట్లో కబుర్లాడుకుంటూ పనిచేసుకుం టున్నారు. కొండడు నీళ్ళు తోడుతా వుంటే రంగి మొక్కలన్నిటికీ నీళ్ళు పోసింది. చిటికెలో గిన్నెలు కడిగి బోర్లించింది రంగి. యిద్దర్నీ చూసి జానకమ్మగారు ముచ్చట పడ్డారు.

''చూడండి వాళ్ళిద్దరు. చిలకా, గోరింకల్లా ఎంత సరదాగా ఆడుతూ, పాడుతూ వున్నారో'' అంది జానకమ్మ రామనాథంగార్ని పిలిచి.

''అవునే. అదృష్టవంతులు. మనమ్మాయి పెళ్ళి చేశాం. ఎప్పుడైనా యిట్లా చూశామా?''

''పాపం దాన్ని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోం దండీ'' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు జానకమ్మ గారు.

''సూడే రంగీ! పాపం ఆ దంపతులెట్టా బాధ పడతన్నారో''

''నాను అదే అనుకుంటన్నాను మావా''

''రైలు టైమవుతోందని రామం సూట్‌కేసు, బెడ్డింగ్ సర్దాడు. విసురుగా బయటికొచ్చాడు.

''ఏవండీ! ఆగండి. నేను వస్తాను. తొందర పడ కండి.''

''నువ్వు మీ నాన్నతో సుఖంగా వుండిక్కడ, నీకు, నాకు ఏ సంబంధమూ లేదు.''

''అలాగనకండీ నేనేం చేశానండీ. వినండీ నా మాట పూర్తిగా''

''ఏంటి వినేది. నీకు మీ నాన్నకావాలో, నేను కావాలో ఆలోచించుకో. ఎప్పుడు డబ్బు పట్టుకొస్తే అప్పుడే రా'' అన్నాడు కర్కశంగా. కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్న అమ్మాయిగార్ని సూసి రంగి మనసు వుడికి పోయింది.

''ఏందమ్మాయిగోరూ ఇంత సదువుకున్నారు. పర వానేదు యిలాంటి వాళ్ళనేం సేసినా బుద్దిరాదు.''

''నువ్వెవరు చెప్పడానికి పనిమనిషివి నీకెందుకు?''

''నేను పనిమనిసినే మాకున్న నీతి, జాతి, పరువు మర్యాద మీకు నేవు. అమ్మగార్ని సిన్నప్పట్నించీ సూత్తావున్నాం. శానా మంచోరు. డబ్బు కాశపడి సేసుకున్నారా బాబూ.''

''నోర్మూయ్! యింకేం వాగావంటే చెంప చెళ్ళు మంటుంది. నీకెందుకు పో అవతలికి.''

### కుర్రతరహా కవిత్వం

## నిరాహార ప్రేమగీతం

*మూడు రోజుల్లోనే తెలిసొచ్చింది నాకు*
*మొదటి ప్రేమ మహా దారుణం*
*మంచి మంచి పదార్థాలు నాకు దూరం కావటానికి*
*మన్మథ బాణాలే కదా కారణం!*

*ఆ కోమలాంబాళ్ గ్రహించటంలేదు నా ప్రేమశక్తి*
*అందుకే ప్రస్తుతం నాది భగ్న హృదయం*
*అంతకుముందు హైక్లాసుగా వుండే నా జీర్ణశక్తి*
*అమాంతం అయిపోయింది మాయం*

*ధగధగలాడే నా బొజ్జ యొక్క తేజస్సు*
*తగ్గిపోయిందని నా హోటలు మిత్రుల గోడు*
*పెసరట్లూ మినప గారెలూ ధ్యానించే మనస్సు*
*ప్రేమతోనే లోడ్ అయిపోయింది నేడు.*

*శాస్త్ర ప్రకారం రోజూ నేను ఆత్రంగా*
*జపిస్తున్న ఒకే పేరు 'కోమలాంబాళ్'*
*కళ్లు విప్పి చూడగానే ప్రత్యక్షం ఎదురుగా*
*కారప్పొడితో కూడిన ఇడ్లీ అండ్ పొంగల్.*

*తెలుసుకున్నాడు వంటవాడు నా కడగళ్లు*
*తీవ్రంగా పూరిస్తున్నాడు నా నోట్లో నీళ్లు*
*తిప్పుతున్నాడు నా దృష్టికి దగిలేటట్లు*
*పప్పుధప్పళం, వడియాలూ, బొబ్బట్లూ*
*ఉంచుతున్నాడు నా చేతికి అందేటట్లు*
*ఊరగాయలూ నేపుళ్లూ నింపిన ప్లేట్లు*

*కాని ప్రేమలో వున్నవాళ్ల కివన్నీ*
*కాబట్టవని నాకు బాగా తెలుసు*
*అందుకే నన్నివ్వి దాకర్షించటంలేదు*
*అతి సుందరమైన మజ్జిగ పులుసు*

*కఠిన పరీక్షలకు గురిచేసే కోమలాంబాళ్*
*గమనించటంలేదా నా దుస్థితి?*
*అరిసెలూ పాలతాలికలూ మానేశాక కూడా*
*ఆ ముండకు అర్థం కాలేదా నా విజాయితీ?*

*తప్పకుండా ఒకనాటికి ఆమె మనస్సు మారుతుంది*
*తన స్వహస్తాలతో నాకు ఉప్మా తినిపిస్తుంది.*

*(ఓడ్ పాస్‌కు అనుసరణ)*

—మేరీ గోల్డ్

"రంగీ వూరుకో" అన్నారు జానకమ్మగారు.


"ఏందమ్మగోరు పెద్ద సదువులు సదివితే సరా. కొత్తయినా గేనం వుండాల, యింతకు అమ్మాయిగారి తప్పేంటి"

"ఊ ముందు నువ్వు నోర్మూస్తావా లేదా"

"ఏమిటండీ! అదేం చేసింది. వూరుకుంటే యింకా ఏమైనా చేస్తారు. ఇంత చదువుకున్నారు ఓపిగ్గా విన్నన్నా వూరుకున్నందుకా. వాళ్ళు మీకంటే నయమండీ! చదువు, పెద్ద కులంలో పుట్టడం గొప్ప కాదండీ! వివేకం వుండాలి. అట్టడుగు నున్న అనాగరికులు మీ దృష్టిలో వాళ్ళు. కాని వాళ్ళకున్న వివేకం, మంచి మీకున్నాయా? మావాళ్ళకున్న సంస్కార హృదయం మీకుందా. మీకన్నా అన్నింటిలో మిన్న వాళ్ళు. సిగ్గులేదూ వాళ్ళ చేత అనిపించుకోవడానికి"

"ఏంటే మాశావ్. నేను అనాగరికుడ్నా" అంటూ కొట్టబోయేలోగా కొండడు అడ్డుపడ్డాడు. ఇంతలో రామ నాథంగారే -

"కొట్టు బాబూ! దాన్నెందుకు హింసిస్తావు. తాగుబోతు, మతి చెడినవాడు చెయ్యాల్సిన పనులవి. నువ్వు చదువుకొని మంచి ఉద్యోగంలో వున్నావు. నా మీద కక్ష వుంటే నన్నను. కాని దాన్నెందుకు బాధ పెడ్తావ్. అప్పో సొప్పో చేసి నీ కారు డబ్బు యిస్తాను సరేనా."




"నాన్నా వద్దు. మీ రప్యల పొలవడం నేనొప్పు కోను. ఏం పరవాలేదు వెళ్ళనీండి" అంది రాధ పౌరుషంగా.

"అమ్మాయిగోరు మీరు లోపలికి నడవండి. సంస్కారవంతులయితే ఒక్క పాటే సెప్పితే సాలు, మేమంతా మీకున్నాం, ఏదో కూలి నాలి చేసుకొని బతుకుతున్నాం. మాకున్న సంతోసం మీకుందా. మేడల్లో వుండగానే సుకం రాదు, మనసుల్లో వుండాల. అయినా అమ్మాయిగారి తప్పు లేదు."

"అవును బాబుగోరు. తొందరపడితే యిచారించాలి తరువాత. బంగారంనాటమ్మాయిగోర్ని యిడిసిపెట్టడ వన్యాయం."

"నేనెంత ఓపిక పట్టినా మీలో మార్పు రాలేదు. నేను చదువుకున్నాను. ఏదైనా వుద్యోగం చేసి బతుకు తాను" అందావేశంగా రాధ.

"ఊరుకోండమ్మాయిగోరూ.. యినాంటోళ్ళని ఆ బగమంతుడు కూడా మార్చనేడు. ఇలాంటోరివల్లే మీవంటి వోరి జీయితాలు నాశనమవుతున్నాయి."

ఈ బెలతో పొడుస్తున్నట్లు అందరు తలో మాటం టుంటే రామంకి పౌరుషం వచ్చింది. రాధ దగ్గరగా వచ్చి "నన్ను క్షమించు రాధా యింకెప్పుడిలా ప్రవర్తిం చను. ఆవేశంతో అన్నవి మరచిపో. ఏదో మానాన్న పోరు పడలేకన్నాను. నాకు మాత్రం తెలీదా, నీవంటి యువతులుంటే యీ లోకంలో కొందరికేనా కనువిప్పు కలగక మానదు. పద పోదాం రైలు టైమవుతోంది" అంటూ నడుస్తున్న యిద్దర్నీ మాస్తూ "రాయే రంగీ, యిప్పటికే శానా రాతిరయిపోనాది. ఎల్తామండమ్మగో రంటూ యిద్దరు చీకట్లోకి నడిచారు నవ్వుకుంటూ.

●


శుభలేఖలు, విజిటింగ్ కార్డ్స్, లెటర్‌హెడ్స్, బిల్లుపుస్తకములు
మొ॥గు అన్నిరకముల ప్రింటింగ్ పనులకు విచ్చేయండి!

శ్రీ జ్యోతి ఆర్ట్ ప్రింటర్స్ * శ్రీరామరాజా ప్రింటర్స్

వెంకట్రామా టాకీస్ వద్ద
ఏలూరు-2

టాక్సీ స్టాండు దగ్గర
తాడేపల్లిగూడెం

స్క్రీన్ ప్రింటింగ్ మరియు ఎంబోజ్ ప్రింటింగ్
మా ప్రత్యేకత!

చిత్రాలయ